


# ఇక్కడ ఎవ్వడు నా మీద వార్త రాయడు

## మీడియా మొత్తం నా చేతిలోనే ఉంటుంది

- ఆ వ్యవస్థ నే మెయింటైన్ చేస్తున్న
- రాజకీయంగా 25 ఏళ్ల అనుభవం నాది
- ఇంతవరకు నాకు వ్యతిరేకంగా ఒక్కడు వార్త రాయలేదు
- భుజాలు తడుముకుంటున్న కార్పొరేటర్
- డిడి 9వార్త కథనంపై అక్కసు





**డిడి 9 వార్త హైదరాబాద్:** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాల నిర్మాణాలను ఆసరాగా చేసుకుని రూల్స్ పేరుతో నిర్మాణదారుల నుండి భారీగా సొమ్మును వసూలు చేసే ప్రక్రియకు అలవాటుపడిన కొందరు కార్పొరేటర్లు తమ అనైతిక వ్యవహారాలను వెలుగులోకి తెస్తే మాత్రం తట్టుకోలేకపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న యజమానులను దేశముదురు లాంటి కార్పొరేటర్లు లక్షల్లో డిమాండ్ చేస్తూ ఓవైపు లబ్ధి పొందుతూనే మరోవైపు తామేదో నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్లగా మాట్లాడడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఇటీవల కాప్రా సర్కిల్ పరిధిలోని నాలుగు, ఆరవ వార్డుల్లో జరుగుతున్న అక్రమ కట్టడాల వ్యవహారాన్ని వివరిస్తూ డిడి9వార్తలో వచ్చిన ఓ కథనం గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నారనే సామెత మాదిరి ఓ కార్పొరేటర్ స్పందన కనిపించింది. తమ స్వలాభాల కోసం అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటూ భారీగా డబ్బులు గడుస్తున్న సదరు కార్పొరేటర్ ను ఉద్దేశించి రాసిన కథనంపై ఒక కార్పొరేటర్ ప్రత్యేకించి స్పందిస్తూ అక్కసు వెల్లగక్కే ప్రయత్నం చేశాడు. కార్పొరేటర్ల ముసుగులో సాగిస్తున్న కలెక్షన్ల వేట పై ప్రజల్లో ఓవైపున పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న అవేమీ పట్టించుకోని ఈ కార్పొరేటర్ తన దారిలో తాను పయనిస్తున్నాడు. ఇదే సమయంలో డిడి9 వార్త కార్పొరేటర్ కు సంబంధించి వచ్చిన ఒక వ్యతిరేక కథనాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయాడు. ఆ కథనంలో అచ్చు గుద్దినట్లు తాము చేసిన పనిలే కనిపిస్తుండడంతో ముందుగానే తొందరపడి భుజాలు తడిమేసుకున్నాడు. ఫోన్ చేసి బెదిరించే ప్రయత్నం చేశాడు. ఒక పెద్ద ఉపోద్ఘాతంలో తన తన వాక్చాతుర్యాన్ని ప్రదర్శించే ప్రయత్నాన్ని చేశాడు. ఏదో గంభీరంగా మాట్లాడి భయపెట్టేద్దామని అనుకున్నాడు. అయితే తాను ఇప్పుడు చేస్తున్న ఈ దందాల కారణంగా అటు పార్టీకి ఇటు తనకి వ్యక్తిగతంగా డ్యామేజ్ అవుతున్నట్లుగా మాత్రం గుర్తించడం లేదు.

### మా దగ్గర విలేకరి ఎవ్వడు రాయడు

డిడి 9 వార్త లో వచ్చిన కథనంపై భుజాలుతడముకున్న కార్పొరేటర్ పెద్దపెద్ద ప్రగల్బాలే పలికాడు. రాజకీయంగా తనకు 25 ఏళ్ల అనుభవం ఉందని ఇంతవరకు ఎవ్వడు తనపై వార్త రాయలేదని మీరు ఎలా రాస్తారు అంటూ వాపోయాడు. తన పరిధిలోని మీడియా అంతా తన చేతుల్లోనే ఉందని తనకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా రాయదని ఇక్కడి మీడియా వ్యవస్థని మొత్తాన్ని తానే మెయింటినెన్స్ చేస్తున్నట్లు గొప్పలు చెప్పే ప్రయత్నాలు చేశాడు. తాను తలుచుకుంటే అక్కడి మీడియాని ఒక్కటిగా చేసి డిడి9 వార్త పైకి ఉసిగొల్పగలననే బెదిరింపు ధోరణితో మాట్లాడాడు. తనతో మంచిగా ఉంటే బావుంటుందని తేడాగా ఉండి ఇలా వార్తలు రాస్తే పరిస్థితులు వేరేలా ఉంటాయంటూ వ్యాఖ్యలు చేశారు . కలెక్షన్ల వ్యవహారంపై వచ్చిన ఆ కథనం పాపం ఆ కార్పొరేటర్కు ఫ్రెస్టేషన్ తెప్పిచ్చినట్లుగా ఉంది అందుకే నవరసాలను పండిస్తూ వాటిని ఇవ్వడానికి శతవిధాల ఆయన ప్రయత్నాలు చేశారు. పాపం ఆయనకు తెలియడం లేదు తన చుట్టూ ఉన్న కొద్దిపాటి వ్యక్తులు చేసే భజన మాత్రమే పరిగణలోకి తీసుకుంటూ ప్రజల్లో నుంచి వస్తున్న వ్యతిరేకతను మాత్రం పట్టించుకోవడం లేదు. కార్పొరేటర్ల మాటున అక్రమ నిర్మాణం దాని నుండి లక్షల్లో వసూలు చేస్తున్నారని ప్రచారం ఆయా వార్డుల్లో విస్తృతంగా పాకి పోతుంది ఇవన్నీ గమనించని సదరు కార్పొరేటర్ డిడి9 వార్త పై తన ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు నానాయాతన పడ్డాడు.

### టిఆర్ఎస్ పార్టీకి నష్టం

ఓవైపు తప్పులు చేస్తూనే మరోవైపు మీడియా పట్ల చులకనగా మాట్లాడే ఇలాంటి కార్పొరేటర్లు జనంలో కూడా పలుచబడుతున్న దృష్ట్యా భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీకి నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయాలు కారు పార్టీ అభిమానుల నుండి వస్తున్నాయి. పదవి ఉన్నంతకాలం అక్రమాస్తులతో పబ్బం గడుపుకునే కార్పొరేటర్ల తీరుతో పార్టీ వ్యవస్థకు బీటల వాడే పరిస్థితులు తలెత్తే నేపథ్యంలో ఆ పార్టీ పెద్దలు ఇలాంటి కార్పొరేటర్ల వ్యవహారంపై దృష్టి సారించకపోతే ప్రజల్లో ఆ పార్టీ చులకన కాక తప్పదు.

